మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం | 17 | మార్చి | 2023 | పేజీలు : 7

### ప్రజల జీవితాలతో

# చెలగటమా..?

**స్మశాన వాటికలో చెత్త డంపు చేయడాన్ని నిలిపివేయాలి: కాంగ్రెస్ నాయకులు**



జమ్మికుంట, మార్చి 16 (మనం న్యూస్): జమ్మి కుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్మశాన వాటికలో బొందను పూడ్చే నెపంతో పట్టణంలోని తడిచెత్త, పొడి చెత్తను మలిన పదార్థాలను డంప్ చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈచెత్తలో హాస్పిటళ్లలోని కాలం చెల్లిన మందులను, వ్యర్థ పదార్థాలను ఇక్కడనే వేస్తున్నారని దీని వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. కాలం చెల్లిన మందులను ఊరుకు సుమారుగా ఐదు కిలోమీటర్ల దూరంలో వేయవలసి ఉండగా ఇక్కడనే వేయడం వలన చుట్టూ ఉన్న ప్రజలకు శ్వాస కోశ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేకాకుండా శ్మశాన వాటికలో వ్యర్థ పదార్థాలను వేయడం వలన దుర్గంధం వెదజల్లి దుర్వాసన లేవడం వలన చుట్టూ ఉన్న ప్రజలు రోగాల పాలవుతున్నారన్నారు. మొరంతో గానీ ఇసుకతో గానీ బొందను పూడ్చవలసి ఉండగా చెత్తచెదారంతో నింపడం వల్ల వర్షాకాలంలో నీరు కలుషితమయ్యే ప్రమాదముందన్నారు. బొందను పూడ్చడానికి 30 లక్షల రూపాయలు మున్సిపాలిటీ నిధుల ద్వారా కేటాయించినట్లు వారు ఆరోపించారు. మొరంతో పూడ్చాల్సిన బొందను తడి చెత్త, పొడిచెత్తతో వ్యర్థ పదార్థాలతో నింపి నిధులను స్వాహా చేసే యత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా శ్మశాన వాటికలోనీ

మిగతా 2లో..

# చైర్మన్ పదవికి బర్కం లక్ష్మి రాజీనామా

**అధికార పార్టీ డైరెక్టర్లపై విమర్శలు**

**అక్రమాలన్నీ బయట పెడతానని స్పష్టీకరణ**



రాజన్న సిరిసిల్ల, మార్చి 16, (మనం న్యూస్): పెద్దూరు సింగిల్ విండోచైర్మన్ పదవికి బర్కం లక్ష్మి గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని తొలి మహిళ సింగిల్ విండో చైర్మన్ గా ఉన్న తనపై అధికార పార్టీ డైరెక్టర్లు ముందు నుంచి అవమానాల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరవై గుంటల భూమికి లక్ష రూపాయలలోను ఇవ్వకపోవడంతో తన పట్ల ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. తనపై అవిశ్వాసం పెట్టేందుకు క్యాంపు రాజకీయాలు నడుపుతున్నారంటూ విమర్శించారు. చిత్తశుద్ధితో రైతులకు సేవలందిస్తుంటే అధికార పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని అన్నారు. రాజీనామా చేసిన రైతుల పక్షాన నిలబడతానని అధికార పార్టీ డైరెక్టర్ల అక్రమాలన్నీ బయటపెడతానని అన్నారు. మహిళల పట్ల అధికార పార్టీకి కనీసం గౌరవం లేకుండా పోయిందని, మంత్రి కేటీఆర్ అండ చూసుకొని నాయకులు ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్నారని అన్నారు.

ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్య క్షులు నాగుల శ్రీనివాస్, యువ మోర్చా నాయ కులు బూర్ల విష్ణు ప్రసాద్, పలువురు మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

### వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోన్న


# అపర భద్రాద్రి

**శోభాయమానంగా రూపుదిద్దకుంటున్న ఇల్లందకుంట దేవాలయం**



ఇల్లందకుంట, మార్చి 16 (మనం న్యూస్): అపర భద్రాదిగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లాలోని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఆలయ ఇవో కందుల సుధాకర్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాకారాలు, గోపురాలకు రంగులతో శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మొదలయ్యే ఈ బ్రహ్మోత్సవాల వేడుక కన్నుల పండువగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.

ఆలయ పరిసరాల రహదారులను మెరుగుపరచాలి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయానికి వచ్చే రహదారులను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షించి తక్షణమే రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో మైక్రో స్టేషన్ వద్ద రోడ్డు గుంతల మయమై మురికి నీరు రోడ్డు పైకి వస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొన్నారు. మండలానికి చెందిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఎంపిపి, సర్పంచ్ ఇతర ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది గానీ పట్టించుకున్న పాపానపోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి, రోడ్లను మెరుగుపరచడంతో పాటు మురికి కాలువల వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.




# పల్లె పల్లెకు ప్రతిమ వైద్య సేవలు




కోనరావుపేట, మార్చి 16 (మనం న్యూస్): పల్లె పల్లెకు ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలందిస్తామని ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్‌దీప స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రథమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్.. దవాఖాన.. మీ దర్వాజాలో అనే నినాదంతో వేములవాడ నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంచార ఆరోగ్య రథంతో ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మద్యపానం, ధూమపానం, పొగాకు నమలడం వంటి చెడు వ్యసనాల ద్వారా చాలామంది క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి ముందస్తుగా క్యాన్సరు చికిత్సను అందించాలని అన్నారు. గ్రామ ప్రజలందరికీ భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విపత్కర సమయంలో రైతులు చేసిన కృషి ఎనలేనిదని అన్నం పెట్టిన రైతన్నకు ప్రతిమ ఫౌండేషన్ ఎప్పటికీ వెన్నుదన్నుగా నిలుస్తుందని పేర్కొన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో ఇప్పటికే రెండు ఉచిత అంబులెన్సులు అందించడం జరిగిందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రతిమ ఫౌండేషన్ పెద్దపీట వేస్తుందని ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లతో స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు యువత కోసం ప్రతిమ ఫౌండేషన్ వృతి నైపుణ్యత కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించి గ్రామాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. అనంతరం ధర్మారం గ్రామానికి చెందిన పొట్లపల్లి ఆశ్రిత అనే నిరుపేద విద్యార్థిని తన బీటెక్ మూడవ సంవత్సరం చదువుకోవడానికి అకాడమీ ఫీజు 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డాక్టర్ చెన్నమనేని వికాస్ దీప అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొక్కుల భారతి, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, గ్రామ పెద్దలు పురుషోత్తం రావు, అశోక్ రావు, కృష్ణ స్వామి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**నిరుపేద విద్యార్థుల చదువుకు చేయూతనందిస్తా**

**ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ దీప**




## పోడు భూముల సాధన కోసం సిపిఐ పోరాటం

**సిపిఐ జాతియ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



కోనరావుపేట, మార్చి 16 (మనం న్యూస్)ః పోడు భూముల సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. నిరుపేద దళిత కుటుంబాలకు పోడు భూములు దక్కే వరకు తాము అండగా ఉండి పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలం మరిమడ్ల గ్రామంలోని కొండం చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలో సెంటు భూమిలేని వంద దళిత కుటుంబాలు వంద ఎకరాల్లో పోడు వ్యవసాయం చేసుకుంటున్న భూములను గురువారం వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దళితులందరికీ మూడెకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులకు భూములు అందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మండల కార్యదర్శి మల్యాల జాన్సన్, జిల్లా నాయకులు జంగం అంజయ్య, కడారి రాములు, రైతులు దిలీప్, రాజనరసయ్యతో పాటు సుమారు వందమంది మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య భవన్‌లో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



సుల్తానాబాద్,మార్చి 16 మనం న్యూస్ ః తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణ త్యాగం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుట కొరకు 56 రోజులపాటు అమర నిరాహార దీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను గురువారం సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి రామ్మూర్తి,కొమురవెల్లి భాస్కర్,పల్లా శ్రీనివాస్,ఎల్లంకి రాజన్న,పల్లా కిషన్,అల్లంకి సత్యనారా యణ, కాసం సత్యనారాయణ,అల్లంకి లింగమూర్తి,అనుగం వెంకటరా జయ్య,సిరిపురం రమేష్,పుల్లూరి రమేష్,అల్లంకి విరేశం,అల్లంకి ప్రభాకర్, కొమురవెల్లి శ్రీనివాస్,రామిడి శ్రీనివాస్,తొడుపునూరి రాజేం ద్రప్రసాద్,అయిత రమేష్,కొమురవెల్లి రమేష్,జెశెట్టి రామ్‌ప్రసాద్,పల్ల భగవాన్,యాంసాని రమాదేవి,జెశెట్టి సుమలత,బాదం వాణి,రామిడి హాసిని,కొమురవెల్లి శివలీల,కొమురవెల్లి సుజాత,కొమరవెల్లి కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

**నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న**

**బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగాలి**

**బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బాలరెడ్డి**



కరీంనగర్, మార్చి 16 (మనం న్యూస్)ః టిఎస్‌పిఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షా పత్రాలు లీకేజీకి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి అన్నారు. నగరంలోని 18వ డివిజన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన టిఎస్పిఎస్సీ చైర్మన్‌తో పాటు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తొమ్మిది సంవత్సరాల నుండి నిర్వహిస్తోన్న పరీక్షలు లోపభూయిష్టంగా మారుతున్నాయన్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడుతూ అనేక మంది విద్యార్థుల జీవితాలను అస్తవ్యస్తంగా మార్చుతున్నప్పటికీ, కెసిఆర్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని బాల రెడ్డి విమర్శించారు. ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా గతంలో ప్రశ్నాపత్రాలు దిద్దడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యల పాలయ్యారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణరెడ్డి, ఓబిసి సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ గౌడ్, పశ్చిమజోన్ బిజెపి కార్యవర్గ సభ్యులు దుర్గం ఆంజనేయులు, సంజీవరెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యం అమ్మాయి పేరు పై ఫిక్స్ డిపాజిట్

**- లైన్స్ క్లబ్ సెంటనరి కాలనీ సేవలు అభినందనీయం**

**- టిబిజికేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజరెడ్డి**



రామగిరి,మార్చి 16 మనం న్యూస్ ః లైన్స్ క్లబ్ సెంటనరి కాలనీ సేవలు అబినందనీయం అని టబిజికేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజరెడ్డి అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ గురువారం ఆర్జీ-3 సివిల్ ఆఫీసులో పనిచేస్తున్న బెల్లం జ్యోతి శ్రీనివాస్,ఇంజనీర్ బూస సురేష్ ఔట్సోర్సింగ్ కార్మికుడు కూతురికి బుస సింధు కి పోస్ట్ ఆఫీస్‌లో 10,000 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ జీవన్ సుకన్య పాలసీ ద్వారా చేపించి ఇచ్చినారు. కష్టం చేసుకుని బతికే వాళ్లకు విద్యా వైద్యం చేపించాలంటే చాలా కష్టంగా ఉన్నాయని ఈ యొక్క డబ్బులు ఆమె పదేళ్ల తర్వాత తీసుకుంటే వాళ్ల కుటుంబానికి ఎంతో ఆసరాగా ఉంటుందని అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలపైన ప్రతి నెల లేక సంవత్సరం ఎంతో కొంత పొదుపు చేసుకోవాలని అన్నారు. సహాయం చేసిన వారిని బెల్లం జ్యోతి శ్రీనివాస్‌ని మిరాయాల రాజిరెడ్డి,లైన్స్ క్లబ్ సభ్యులు అందరినీ అభినిందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్,కోశాధికారి కొంక పోచయ్య, డైరెక్టర్స్ గంట వెంకటరమణారెడ్డి,పివి రావు, ఆర్గనైజర్స్ టీవీ సురేష్‌బాబు,కళాధర్ రెడ్డి,రేణుకుమార్ ,స్వామి,బూస స్వామి పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే ప్రతిభ పోటీలు



ఎలిగేడు,మార్చి 16 మనం న్యూస్ ః విద్యార్థుల్లోని ప్రతి భను వెలికి తీసే అందుకే ప్రతిభ పో టీలు నిర్వహించి నట్లు ఆర్గనైజర్స్ తా టిపల్లి సతీష్ బా బు, అడ్డగుంట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఎలిగేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ సౌజన్యంతో ఇటీవల నిర్వహించిన ప్రతిభా పోటీలు వ్యాసరచన, క్వీజ్,ముగ్గుల పోటీల విజేతలకు బహుమతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జడల సత్యనారాయణ,ఎస్ఎంసి చైర్మన్ మండల శ్రీశైలం తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్త దానంతోనే ప్రాణదానం

## సుందరగిరి సర్పంచ్‌శ్రీ మూర్తి రమేష్

చిగురుమామిడి, మార్చి16( మనంన్యూస్): ఒకరు రక్తదానం చేయడం వల్ల అది వేరొకరికి ప్రాణదానం అవుతుందని సుందరగిరి సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ అన్నారు. కార్స్ అడ్డా కరీంనగర్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము ముందు బేస్త సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ మాట్లాడుతూ మారుతున్న కాలం దృష్ట్యా అనేక ఆరోగ్య సమస్యల వల్ల ఆక్సిడెంట్ల వల్ల ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం అయినప్పుడు, బ్లడ్ బ్యాంక్ ల ద్వారా రక్తాన్ని అందించడం జరుగుతుందని అన్నారు .ముఖ్యంగా యువత రక్తదానం చేయడం ద్వారా బ్లడ్ బ్యాంకులలో తగినంత రక్తం ఉండటం వల్ల ఆపదలో వున్న వ్యక్తులకు వెంటనే అందించవచ్చని చెప్పారు .ఇలాంటి సమయంలో కార్స్ అడ్డ కరీంనగర్ యూట్యూబ్ ఛానల్ వారు కేవలం వ్యాపార వృత్తినే కాకుండా సేవా దృక్పథం కొద్దీ యువతను ముందుకు నడిపించే విధంగా వారి ద్వారా రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. చిగురు మామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రక్తం అత్యవసర సమయంలో అవసరం ఉన్నప్పుడు ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్స్ అడ్డా కరీంనగర్ నిర్వాహకులు



శ్రీ మూర్తి సతీష్ బాకం ఆదర్శ్ వార్డు సభ్యులు కంది శంకర్, నాంపల్లి కొమురయ్య, నవీన్, రాజు, పోలోజు సంతోష్, మహేందర్ తో పాటు రెడ్ క్రాస్ సొసైటీ లైన్స్ క్లబ్ ప్రతినిధులు, యువకులు ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల కళ్ళలో వెలుగులు నింపడమే కేసీఆర్ లక్ష్యం



జమ్మికుంట రూరల్; మార్చి16 (మనం న్యూస్) పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ కేడిసిసిబి వైస్ చైర్మన్ రమేష్‌లు అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం జమ్మికుంట జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ ప్రారంభించారు.ఈ కంటి వెలుగు పరీక్షలు దాదాపు 13 రోజులు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే కెసిఆర్‌లక్ష్యమని, ప్రజల కళ్ళలో వెలుగులు నింపడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టారని వారు కొనియాడారు. ఈ మధ్యకాలంలో ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో ప్రవేశపెట్టడం జిల్లాకే గర్వకారణంగా ఉందని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, ఎంపీటీసీ నేరెళ్ల వసుంధర వెంకన్న, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ కనపర్తి లింగారావు,ఉప సర్పంచ్ పోషిణి సత్యనారాయణ,హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వొళ్ళాల శ్రీనివాస్,బి ఆర్ ఎస్ యూత్ నాయకుడు మొహమ్మద్ రహమాన్,వార్డు మెౌబర్లు,గ్రామ పంచాయతీ పాలక వర్గ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు,ఆశా వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు,గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుకు విశేష స్పందన

### గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్



గంభీరావుపేట ,మార్చి16( మనం న్యూస్): పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు పథకానికి విశేష స్పందన లభిస్తుందనిగంభీరావుపేట గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్ అన్నారు .గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కంటి వెలుగులో అత్యుత్తమైన సేవలు అందిస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఇప్పటివరకు ఎవరైనా పరీక్షలు చేసుకొని వారు తక్షణమే కంటి పరీక్షలు చేసుకుని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న కంటి అద్దాలను తీసుకోవాలని కోరారు .కార్యక్రమం లో కంటి వైద్య సిబ్బందితోపాటు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో టీడీపీ బలోపేతానికి కృషిచేయాలి

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డి



కరీంనగర్, మార్చి 16( మనం న్యూస్): తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకునాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు నన్నూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీకార్యక్రమంపై గురువారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, ముఖ్య నాయకుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్ఠానం చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని, నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా సభ్యత్వాలు నమోదు చేయించాలని ఆయన కోరారు. పార్టీ కార్యకర్తల్లో కొంత స్తబ్ధత నెలకొనిఉందని, అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ కమిటీ పరిశీలకులు వంచ శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్యాడపుఆగయ్య, మానకొండూర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ఎడ్ల వెంకటయ్య, చొప్పదండి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జంగం అంజయ్య, వేములవాడ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రాంబాబు గౌడ్, హుస్నాబాద్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బత్తిని శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు దామెర సత్యం, పర్లపల్లి రవీందర్, ఎర్రవెల్లి రవీందర్, సాయిల్ల రాజమల్లయ్య,పార్లమెంట్ నాయకులు సందబోయిన రాజేశం, లొంక భాస్కరశర్మ,దాసరి రామకృష్ణారెడ్డి, ఎనిమిల్ల కిషన్,తాటికొండ శేఖర్,ఎర్రవెల్లి వినీత్, గంగాధర కనుకయ్య, పిట్టల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే ఇదేనా కమిషనర్ సారూ

### మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక



జమ్మికుంట, మార్చి16( మనం న్యూస్) :జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కొండూరు కాంప్లెక్స్ ఏరియాలోని సీసీ రోడ్డు డ్యామేజ్ అయి ఇనుప రాడ్లు తేలి వచ్చి పోయే వాహనదారులకు ప్రమాదకరంగా రోడ్లు మారాయనీ కమిషనర్ సారూ అభివృద్ధి అంటే ఇదేనా అని జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ప్రశ్నించారు. కమీషనర్ వెంటనే స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## టిఎస్‌పిఎస్‌సి పపేర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలి

### ఎబివిపి డిమాండ్



కరీంనగర్ కలెక్టరేట్,మార్చి16( మనంన్యూస్) టిఎస్‌పిఎస్‌సి పపేర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూఎబివిపి జిల్లాశాఖ ఆధ్వర్యంలో గురువారం శాతవాహన యూనివర్సిటీ ముందు రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగాస్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు నిరుద్యోగులకు ఆశలు చిగురించే విధంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందని,ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రశ్నాపత్రం పేపర్ లీక్ కావడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఆశలపై నీళ్లు చల్లిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించే విధంగా సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు నందు, యునివర్సిటీ విద్యార్థులు రమేష్,యాదవ్,చందు,కిరణ్,నగర కార్యకర్తలు శివ, శ్రివర్ధన్, అబ్దుల్ రెహ్మాన్,శేషాద్రి,సాయికృష్ణ పాల్గొన్నారు..

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



జమ్మికుంట, మార్చి16( మనం న్యూస్): పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంటలో ఘనంగా నిర్వహించారు. వైశ్య కులంలో పుట్టిన ఆణిముత్యం పొట్టి శ్రీరాములు అని జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు రావికంటి నీలకంఠం అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలోమజ్జిగ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి అయిత రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్, జోనల్ చైర్మన్ తంగళ్ళపల్లి రాయభాస్కర్, వాసవి క్లబ్ సభ్యులు రావికంటి రవీందర్ కాసం సాంబయ్య, కాసం దేవదాసు ,జొన్నల నారాయణ, పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్దన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

## కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా




సిరిసిల్ల టౌన్,మార్చి16( మనంన్యూస్) టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్దన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూభారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ పేపర్ లీకేజీపై సీబీసిఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కాన్ఫిడెన్షియల్ విభాగంలోకి ఇతర సెక్షన్లలో డ్యూటీ చేసే వ్యక్తులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎలా ప్రవేశించారో,యూజర్ ఐడీ,పాస్ వర్డ్ లు వారి చేతికి ఎలా వచ్చాయో, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పులిదిండి ప్రవీణ్ కుమార్ మరియు నెట్వర్క్ మేనేజర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ రెడ్డి ల పాత్రపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలన్నారు .పబ్లిక్ సర్వీస్ కమీషన్ లో 350 పైగా ఉద్యోగ సిబ్బంది అవసరం ఉండగా కేవలం 80 మంది సిబ్బందితో కాలం వెళ్ళదీస్తున్నారనీ, కాన్ఫిడెన్షియల్ విభాగంలోకి ఎవరు వెళ్తున్నారో పర్యవేక్షణ లేదనీ,టీఎస్ పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఈ ఘటనకు భాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు.తెలంగాణ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని నిరసన తెలియజేశారు. లేని యెడల భవిష్యత్ లో తీవ్ర ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, నాయకులు సొల్లు సాయి, దినేష్, భాస్కర్, శేఖర్, వేణు, కార్తీక్, విజయ్, నిషాల్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మ్యూజిక్ పోటీలలో పారమిత పాఠశాలకు రెండవస్థానం



కరీంనగర్ టౌన్,మార్చి16( మనంన్యూస్)ఇటీవల బాచ్ ఇంటర్నేషనల్, మెల్బోర్న్ వారు ఆన్‌లైన్ నిర్వహించిన సంగీత పోటీలలో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల అంతర్జాతీయ స్థాయి లో రెండవస్థానం పొందిందని పాఠశాల ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య తెలిపారు. 21 కి పైగా దేశాల నుండి వివిధ అభ్యర్థులు పాల్గొన్న ఈ పోటీలలో 30 మంది విద్యార్థులతో కూడిన పారమిత పాఠశాల గాయక బృందానికి రెండవస్థానం రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. పారమిత పాఠశాల కేవలం చదువుకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కి కృషిచేస్తుందని పారమిత విద్యాసంస్థ ల చైర్మన్ ప్రసాదరావు తెలిపారు.ఈ సందర్భం గా అంతర్జాతీయ అవార్డు పొందిన విద్యార్థుల గాయక బృందాన్ని మరియు మ్యూజిక్ టీచర్ జితుమణి శర్మ ను ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రబింద్ర పాత్రో, లక్ష్మీదీప్తి, హరిప్రియ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం




పెద్దపల్లి, మార్చి 16 (మనం ప్రతినిధి): గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరంను గురువారం మూడవరోజు రాఘవాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా రఘవాపూర్ గ్రామంలో గ్రామ సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలో మనిషి ఏపనిచేసిన ఆపని జరుగుతుందని, కానీ ఆనందం మాత్రం దొరకడం లేదని, ఆనందం దొరకడానికి కావలసిన పరిజ్ఞానాన్ని ఎన్.ఎస్.ఎస్‌లో దొరుకుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఏ. సమద్, ఎన్.ఎస్.ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

## ఈనెల 18న జాబ్ మేళా

### ప్రైవేట్ రంగంలో లోన్ ఆఫీసర్ పోస్టుల భర్తీ

### జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి

పెద్దపల్లి, మార్చి 16(మనం ప్రతినిధి): భారత ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్ (ఇండస్ ఇండ్ బ్యాంక్ లిమిటెడ్) ప్రైవేట్ రంగంలో 40లోన్ ఆఫీసర్ పోస్టు భర్తీకై ఈనెల 18న ఉదయం 11గంటలకు స్థానిక ఐటిఐలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు గురువారం ఒక ప్రకటలో తెలిపారు. 18నుండి 28ఏళ్ల వయస్సుగల పురుష అభ్యర్థులు ఇంటర్, డిగ్రీతో పాటు ద్విచక్ర వాహన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఎంపికైన వారు రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రాంతంలో నైనా పనిచేసే విధంగా ఉండాలని, అసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువకులు జాబ్ మేళాకు పూర్తి సమాచారం, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఆప్రకటనలో కోరారు. మరిన్ని వివరాల 8985336947, 9502642441 గల నంబర్ నందు సంప్రదించాలని ఆయన కోరారు.

## వరిలో వచ్చే అగ్గితెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



వీణవంక- మార్చి 16(మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో పయనీర్ కంపెనీ బృందం గురువారం క్షేత్రస్థాయిలో పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ ఆర్పీఎం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఈ సమయం లో వరిలో దోమ, అగ్గితెగులు వచ్చే అవకాశం ఉందని, ముందస్తు జాగ్రత్తగా మందులు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆర్గనైజర్ బండారి తిరుపతి, టిపిఎల్ అశోక్, పోచంపల్లిసురేష్, మోర్తాలరఘు వరణ్, తిరుపతిరెడ్డి, సాయి ,రైతులు నాగిడి మల్లారెడ్డి, శంకరయ్య ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు అభినందనలు



వీణవంక- మార్చి 16(మనం న్యూస్): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న ఖేలో కరీంనగర్ జీతో కరీంనగర్ క్రీడోత్సవాలలో భాగంగా గురువారం కరీంనగర్ లో జరిగిన వాలీబాల్ పోటీలలో హుజురాబాద్, వీణవంక మండలాల జట్లు పాల్గొనగా ఈ ఫైనల్ మ్యాచ్‌లో హుజురాబాద్ జట్టుపై వీణవంక జట్టు ఘనవిజయం సాధించింది. విజేతలను క్రీడా ఉత్సవ కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి,హుజురాబాద్ కో కన్వీనర్ సిహెచ్‌నరసింహరాజు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, వీణవంక మండల బిజెపి అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, సంది సురేందర్‌రెడ్డి లు అభినందించారు.

## విద్యార్థులు భయం వదిలి పరీక్షలకు సన్నద్ధం కావాలి

### ఎస్ఐ దాస సుధాకర్



చిగురుమామిడి, మార్చి16(మనం న్యూస్): పరీక్షలు అనగానే విద్యార్థులకు భయం ఉంటుందని భయం వదిలి పరీక్షలకు సన్నద్ధం కావాలని చిగురుమామిడి ఎస్ఐ దాససుధాకర్ సూచించారు.నవాబుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రణిధి ఫౌండేషన్ నవాబుపేట ఆధ్వర్యంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఎస్ఐ దాస సుధాకర్ చేతులమీదుగా పరీక్షా సామగ్రిని అందించారు.అనంతరం ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు నిరాశను వదిలి ఆత్మ స్థైర్యంతో ఉత్సాహంగా ఉండాలన్నారు,ప్రతి ఒక విద్యార్థి ప్రయత్నం గెలుపు వైపు మాత్రమే ఉండాలని,లక్ష్యం వైపు కొనసాగాలన్నారు,ప్రయత్నంలో వెనుకబడినా కూడా నిరుత్సాహ పడకుండా లక్ష్యం సాధించే దిశగా మళ్ళీ ప్రయత్నం చేయాలన్నారు.విద్యార్థులు తొందరపాటులో ఆవేశపూరిత చెడ్డ నిర్ణయాలు తీసుకోవద్దని,ఆలోచనతో ముందుగా సాగాలని అప్పుడే మనతో పాటు తల్లిదండ్రులకు సమాజంలో మంచిపేరు ఉంటుందన్నారు.ఎస్ఐ డి సుధాకర్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో మొక్కను నాటి,విద్యార్థులకు స్వీట్లు పంచారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబు రావు,ఉపాధ్యాయ బృందం, ప్రణిధి ఫౌండేషన్ కార్యనిర్వహణ సభ్యులు బుర్ర శ్రీనివాస్,పిల్లి తిరుపతి,గూళ్ల రాజు,బోయిని వంశీకృష్ణ,ప్రశాంత్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ రోజు పరీక్షకు 5611మంది హాజరు

### 170మంది విద్యార్థులు గైర్హాజరు

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, మార్చి 16(మనం ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ పరీక్ష రెండవ రోజు ప్రశాంతంగా జరిగిందని, గురువారం రోజున ఇంటర్ రెండవ సంవత్సరం రెండవ భాష పేపర్-2 పరీక్ష జరుగగా 5781మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా (5611) మంది విద్యార్థులు హాజరయ్యారని, జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని, (170)మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ అభ్యర్థులు (4707)మందికి గాను (4583)మంది హాజరు కాగా, (124) మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషన్ (1074) మందికి గాను (1028)మంది హాజరు కాగా (46)మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా గురువారం 97.05శాతం హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆప్రకటనలో పేర్కొన్నారు.


# పల్లె పల్లెకు ప్రతిమ వైద్య సేవలు




కోనరావుపేట, మార్చి 16 (మనం న్యూస్): పల్లె పల్లెకు ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలందిస్తామని ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్‌దీప స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రథమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్.. దవాఖాన.. మీ దర్వాజాలో అనే నినాదంతో వేములవాడ నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంచార ఆరోగ్య రథంతో ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మద్యపానం, ధూమపానం, పొగాకు నమలడం వంటి చెడు వ్యసనాల ద్వారా చాలామంది క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి ముందస్తుగా క్యాన్సరు చికిత్సను అందించాలని అన్నారు. గ్రామ ప్రజలందరికీ భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విపత్కర సమయంలో రైతులు చేసిన కృషి ఎనలేనిదని అన్నం పెట్టిన రైతన్నకు ప్రతిమ ఫౌండేషన్ ఎప్పటికీ

### నిరుపేద విద్యార్థుల చదువుకు చేయూతనందిస్తా
### ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ దీప

వెన్నుదన్నుగా నిలుస్తుందని పేర్కొన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో ఇప్పటికే రెండు ఉచిత అంబులెన్సులు అందించడం జరిగిందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రతిమ ఫౌండేషన్ పెద్దపీట వేస్తుందని ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లతో స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు యువత కోసం ప్రతిమ ఫౌండేషన్ వృత్తి నైపుణ్యత కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించి గ్రామాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. అనంతరం ధర్మారం గ్రామానికి చెందిన పొట్లపల్లి ఆశ్రిత అనే నిరుపేద విద్యార్థిని తన బీటెక్ మూడవ సంవత్సరం చదువుకోవడానికి అకాడమీ ఫీజు 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డాక్టర్ చెన్నమనేని వికాస్ దీప అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొక్కుల భారతి, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, గ్రామ పెద్దలు పురుషోత్తం రావు, అశోక్ రావు, కృష్ణ స్వామి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## పోడు భూముల సాధన కోసం సిపిఐ పోరాటం
### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



కోనరావుపేట, మార్చి 16 (మనం న్యూస్)ః పోడు భూముల సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. నిరుపేద దళిత కుటుంబాలకు పోడు భూములు దక్కే వరకు తాము అండగా ఉండి పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని కొండం చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలో సెంటు భూమిలేని వంద దళిత కుటుంబాలు వంద ఎకరాల్లో పోడు వ్యవసాయం చేసుకుంటున్న భూములను గురువారం వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దళితులందరికీ మూడెకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులకు భూములు అందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మండల కార్యదర్శి మల్యాల జాన్సన్, జిల్లా నాయకులు జంగం అంజయ్య, కడారి రాములు, రైతులు దిలీప్, రాజనరసయ్యతో పాటు సుమారు వందమంది మహిళా రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన
## సుదర్శన చక్ర, జయ విజయ ప్రతిష్ఠ



కరీంనగర్, మార్చి 16 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలోని స్థానిక పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుదర్శన చక్ర, జయ విజయ ప్రతిష్ట ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ జ్యోతిష్య, వాస్తు ఆగమ శాస్త్ర పండితులు నమిలకొండ రమణాచార్య ఆధ్వర్యంలో మొదటి రోజు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబం ధనం, అగ్ని ప్రతిష్ట, మంటపారాధన, మూర్తులకు అభిషేకం, జలాధివా సము కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండితులు కొదమగుళ్ల వెంకటరమణాచార్యులు, నమిలకొండ రామకృష్ణమాచార్యులు, శేషం నవీన్ కుమార్, తిరువరంగం భరతాచార్యుల మంత్రోచ్ఛారణల మధ్య ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులు జరుగనున్న ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, శుక్రవారం ఉదయం 108 కలశాలతో అభిషేకం, శనివారం రోజున మహా పూర్ణాహుతి, శ్రీ శ్రీనివాస కళ్యాణం నిర్వహించనున్నట్లు, ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకృష్ణ, జడ్పీటిసి సభ్యులు శేఖర్ గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజు, ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి, కమిటీ సభ్యులు శ్రీనివాస్ స్వామి, పరశురాములు, స్థానిక పురోహితులు గౌతమ్ శర్మ, మనోహర్‌శర్మ, ఆంజనేయశర్మ, వామనకిషన్ శర్మ, శ్రీధర్ శర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే



### నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న
### బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగాలి
### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బాలరెడ్డి

కరీంనగర్, మార్చి 16 (మనం న్యూస్)ః టిఎస్‌పిఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షా పత్రాలు లీకేజీకి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి అన్నారు. నగరంలోని 18వ డివిజన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన టిఎస్పీఎస్సీ చైర్మన్‌తో పాటు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తొమ్మిది సంవత్సరాల నుండి నిర్వహిస్తోన్న పరీక్షలు లోపభూయిష్టంగా మారుతున్నాయన్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడుతూ అనేక మంది విద్యార్థుల జీవితాలను అస్తవ్యస్తంగా మార్చుతున్నప్పటికీ, కెసిఆర్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని బాల రెడ్డి విమర్శించారు. ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా గతంలో ప్రశ్నాపత్రాలు దిద్దడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యల పాలయ్యారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణరెడ్డి, ఓబిసి సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ గౌడ్, పశ్చిమజోన్ బిజెపి కార్యవర్గ సభ్యులు దుర్గం ఆంజనేయులు, సంజీవరెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం,మంత్రులు,జెడ్పీ చైర్మన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**- 10 లక్షలు మంజూరుపై కురుమ కులస్థుల హర్షాతిరేకం**

**- కేసీఆర్,కేటీఆర్,కొప్పుల ఈశ్వర్,పుట్ట మధుల చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కురుమ కులస్థులు**



రామగిరి,మార్చి 16 మనం న్యూస్ : కమాన్‌పూర్ మండల కేంద్రంలోని గోకుల్ నగర్ కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి డిఎం ఎఫ్టీ నిధుల ద్వారా పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ 10 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా గురువారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రులు కేటీఆర్,కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చిత్రపటానికి కమాన్‌పూర్ మండల ఎంపీపీ రాచకొండ లక్ష్మి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు కురుమ కులస్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు నరిగే మల్లేష్ కురుమ,ఉపాధ్యక్షులు కోరే భీరయ్య కురుమ,గౌరవ అధ్యక్షులు కొమ్ము చేరాలు కురుమ,కురుమ కులస్థులు నీల రాజయ్య,నరిగే సాయిలు,కొమ్ము మల్లేష్,తూండ్ల పెద్ద రాజన్న,తూండ్ల చిన్న ఐలయ్య, నరిగే కొమురయ్య, కొమ్ము మల్లేష్, సాన భీరయ్య, దుర్కి తిరుపతి, గోపు మహేందర్,కొమ్ము కుమార్,సాన మల్లేష్,గోపు పర్వతాలు,మేకల కొమురయ్య, నరిగే రాయమల్లు,పోతరాజు ఐలయ్య, కొమ్ము ఓదెలు, కాస రవి, నరిగే శంకర్, కొమ్ము తిరుపతి,కోరే ఐలయ్య, గోవిందుల ప్రవీణ్,దుర్కి కుమార్, సీర సమ్మయ్య, దయ్యాల రమేష్, ముధూకర్, కుమరస్వామి,సాన సురేష్ కురుమలతో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కమాన్‌పూర్ మండల వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కమాన్‌పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి,కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు,కమాన్‌పూర్ సర్పంచ్ నీల సరిత,ఉపసర్పంచ్ బొజ్జ రాజసాగర్ ,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోర సంపత్, స్థానిక వార్డ్ సభ్యులు హసీనా,బిఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి,నీలం శ్రీనివాస్,గడప కృష్ణమూర్తి,కమ్మగోని అనిల్,కుందారపు సత్యం,గొడిశెల స్వామి, అమీర్ ఖాన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి మారుపేరు వెంగళ హనుమయ్య




ఎలిగేడు,మార్చి 16 మనం న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు మాజీ ఎంపీపీ సుదీర్ఘకాలంగా ఎలిగేడు గ్రామ సర్పంచిగా సేవలందించిన కీర్తిశేషులు వెంగళ హమ్మయ్య అభివృద్ధికి మారుపేరని ఎలిగేడు గ్రామ ఎంచాయతీ మాజీ వార్డు సభ్యులు తాటిపల్లి సతీష్‌బాబు,ఆయన అభిమాని అడ్డగుంట శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన 97 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నివాళులర్పించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు,బిస్కెట్ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాలుకాలో జరగని అభివృద్ధి ఎలిగేడ లో జరిగిందని ఆనాడే తాగునీరు,బ్యాంకు,పోస్ట్ ఆఫీస్,టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, కరెంటు ఎన్నో ఇలాంటి అభివృద్ధి పనులు వారి హయాంలో జరగాయని గుర్తు చేశారు. ఇప్పటికీ ఆయన లేని లోటు తీరనిలోటు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మండఅల శ్రీశైలం,వైద్యాధికారి డాక్టర్ నిస్సిక్రిస్టినా పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన జీఎం పర్సనల్ కు సన్మానం



రామగిరి,మార్చి 16 మనం న్యూస్ : సింగరేణి సంస్థలో జీఎం పర్సనల్ గా విధులు నిర్వహిస్తూ 20,02,23న పదవి విరణ పొందిన ఏ.ఆనందరావు ను జిఎం కార్యాలయం నందు గురువారం జరిగిన కార్యక్రమంలో ఆర్జీ–3 జిఎం టి.వెంకటేశ్వరరావులతో పాటు ఇతర అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి,శాలువాతో సత్కరించి,జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పలు పదవుల్లో సుమారు 35 సంవత్సరాలు సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి,క్రమశిక్షణతో,స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందిన ఏ.ఆనందరావు చేసిన పనులను గుర్తు చేస్తూ కొనియాడారు. అదేవిధంగా అతను చేసిన పనులను పలువురు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పి.ఎలీషా,ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసలు,పర్సనల్ డిజి ఎం .విలాస్ శ్రీనివాస్ పోద్దార్,డివైపి ఎంలు ఎం.రవీందర్‌రెడ్డి,కే.మారుతి,సీనియర్ పివో మతిన్ హుస్సేన్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన సత్యనారాయణ



మెట్ పల్లి, మార్చి 16 (మనం న్యూస్) : పలువురు దాడి చేసిన ఘటనలో గాయపడిన జర్నలిస్టు వేణు రావు వైస్సార్ తెలంగాణ పార్టీ కోరుట్ల నియోజ కవర్గ ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులపై దాడులు జరగడం తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఆనవాయితీగా మారిందన్నారు. దాడి చేసిన వారు ఎంతటి వారైనా అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

## నాణ్యతలేని భోజనంతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా పట్టించుకోరా..?

**ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కో- కన్వీనర్ రంజిత్ కుమార్**



రాజన్న సిరిసిల్ల, మార్చి 16 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యతలేని భోజనంతో విద్యార్థు లు ఆసుపత్రుల పాలవుతున్నారని, ఫుడ్ ఫాయిజాన్ కేసులపై మంత్రి కెటిఆర్ పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తున్నారని ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కో–కన్వీనర్ మారవేని రంజిత్ కుమార్ మండిపడ్డారు. తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇటీవల భోజనం చేసిన తరువాత 70 మంది విద్యార్థు లు అనారోగ్యానికి గురైన విషయం బయటకు రాకుండా అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. విద్యార్థులకు న్యాయం చేయాల ని గురుకుల ముందు ధర్నా చేసిన ఎబివిపి నాయకులపైన దాడి చేసిన పోలీస్ అధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పోలీస్ శాఖ బిఆర్ఎస్ పార్టీ మంత్రి కెటిఆర్‌కు మద్ధతుగా వ్యవహరిస్తున్నారని, ప్రశ్నిస్తే దాడులు చేస్తారా..? అని ప్రశ్నించారు. జిల్లాలో గురుకులాల్లో కేజీబీవీ హాస్టళ్లలో నాణ్యత లేని ఆహారం, పురుగుల అన్నం, కుళ్లిపోయిన కూరగాయలు పెడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. వెంటనే విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, అలాగే ఆర్సిఓ, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల కేజీబీవీ హాస్టల్స్ సమస్యలు పరిష్కారం చేయాలని, లేని ఎడల మంత్రి కేటీఆర్ ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి హాస్టల్స్ జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు, సామన పల్లి ప్రశాంత్, లోపేలి రాజు, తిరుపతి, కార్తీక్, మధు, రాహుల్, రాజు, నవీన్, గిరిధర్, మహేష్, అరవింద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైలో రత్నాపూర్ వాసి మృతి



రామగిరి,మార్చి 16 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కలికోట శ్రీనివాస్ (35) చెన్నైలో మృత్యువాత పడ్డాడు. ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఆదివారం రాత్రి రత్నాపూర్ కు బయలుదేరాడు. చెన్నై రైల్వే స్టేషన్ కు దగ్గరలో శవమై పడి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారు ఇచ్చిన సమాచారంతో బంధువులు బుధవారం రాత్రి అక్కడికి చేరుకున్నారు. ఈయన కు భార్య సువర్ణ,కుమారులు అక్షిత్ (3),మోక్షిత్ (2),కూతురు (1) ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సుల్తానాబాద్,మార్చి 16 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ముత్యం ఓదెలు ప్రమాదశాత్తు చెరువులో చేపల వేటకు వెళ్లి మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును మృతుని భార్య ముత్యం సరోజనకి గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి,ఎంపీపీ బాలాజీరావు,మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు,మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్,రైతు సమితి మండలాధ్యక్షుడు రాజమల్లయ్య,ఎఎంసీ చైర్మెన్ బుర్ర శ్రీనివాస్,పట్టణాధ్యక్షుడు గుణపతి,సర్పంచ్ విజేందర్,ఎంపిటీసీ శంకర్,ఎఎంసీ డైరెక్టర్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ పద్మారావు,నాయకులు సంజీవ్,సంపత్,కోటగిరి అనిల్,శ్రీనివాసరావు, రమేష్,రాజయ్య, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే నేరంగా పరిగణిస్తాం

## సిపి సుబ్బారాయుడు

కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (మనం న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు పాల్పడటాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల స్వయంగా ప్రమాదాలకు గురవ్వడంతో పాటు ఇతరులకు ఢీకొన్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయ న్నారు. మద్యం సేవించి ఈ మధ్య కాలంలో పట్టుబడిన వాహనదారులకు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గురువారం కమిషనరేట్ కేంద్రంలోని ఓపెన్ థియేటర్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడటం అవమానకరంగా భావించాలన్నారు. మద్యం మత్తులో మెదడు పనిచేయక, శరీరం ఆధీనంలో ఉండక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల శరీరభాగాలు విరగడం, తలకు తీవ్రమైన గాయాలు కావడం, మరికొందరు జీవచ్ఛవాలుగా మారి దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మద్యం మత్తులో జరుగుతున్న ప్రమాదాలతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతూ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చుతుండగా మరికొందరి కుటుంబాలు అనాధలుగా మారుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి రెండవసారి పట్టుబడిన వారిపై




క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు వారి లైసెన్సులను రద్దు చేసేందుకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. పోలీసు కేసులు నమోదైతే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించకపోవడమే కాకుండా పాస్ పోర్టులు లభించవని సిపి చెప్పారు. ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడుపుతుండటం వల్లనే ఎక్కువశాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు.

**: మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులు వాహన యజమానులపై కూడా కేసులు తప్పవు :**

మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులు, వాహనాల యజమానులపై ఐపిసి సెక్షన్లతో పాటు ఎంవి యాక్ట్ కేసులను నమోదు చేస్తామని సిపి సుబ్బారాయుడు స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇచ్చేటప్పుడు తల్లిదండ్రులు, వాహనదారులు ఆలోచించాలని చెప్పారు. మైనర్లు చిన్నచిన్న కారణాలు చూపుతూ ఎంత బతిమలాడిన కూడా వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. మైనర్లు ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్‌లకు పాల్పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడేందుకు కారకులవుతున్న దుకాణాదారులపై కూడా కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. దుకాణాదారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వినియోగదారులు పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులతో తాము మళ్ళీ మద్యం సేవించి వాహనాలు నడుపమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్.శ్రీనివాస్, జి.చంద్రమోహన్, ఏసిపి బి.విజయ్‌కుమార్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు తిరుమల్, నాగార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ క్రైమ్, గంగాధర, గన్నేరువరం, మానకొండూర్ రూరల్.
జగిత్యాల జిల్లా : జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ఎడ్యూకేషన్, దరూర్ క్యాంపు, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, సారంగాపూర్, గొల్లపల్లి, మల్యాల, ఎండపల్లి,
రాజన్న సిరిసిల్ల జిల్లా : సిరిసిల్ల క్రైమ్, సిరిసిల్ల ఆర్.సి., రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ ఆర్.సి., ముస్తాబాద్.
పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి / ఆర్.సి., టౌన్, రూరల్, రామగుండం, కోల్‌సిటి, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, అంతర్గాం, 8ఇన్ క్లైయిన్ కాలని, బసంత్‌నగర్.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన,
కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

కె. తిరుపతి రెడ్డి
బ్యూరో ఇంచార్జ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సెల్ : 83339 98076